


## జయమ్మ పోస్టర్‌తో రూమర్లకు చెక్

పెళ్లి తర్వాత విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంటగా నటిస్తోన్న రణబాలి మూవీ పోస్ట్‌పోన్ అవనున్నట్లు కొద్ది రోజులుగా ప్రచారం జరుగుతోంది. ఈ పోస్ట్‌పోన్ రూమర్లను మేకర్స్ కొట్టిపడేశారు. సెప్టెంబర్ 11నే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు హింట్ ఇచ్చేశారు. రష్మిక పోస్టర్ ద్వారా క్లారిటీ ఇచ్చారు. ఇందులో జయమ్మ పాత్రలో రశ్మిక నటిస్తోంది. పెళ్లి కూతురిలా రెడీ అయ్యి ట్రెడిషనల్ లుక్‌తో ఆకట్టుకుంటుంది. విజయ్ సిక్స్‌ప్యాక్‌లో యోధుడిగా దర్శనమిచ్చాడు. ప్రస్తుతం ఈ కొత్త పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కాగా ఈ మూవీకి రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వం వహిస్తున్నారు. హిస్టారికల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతోన్న ఈ మూవీలో హాలీవుడ్ నటుడు ఆర్నాల్ వోస్లో ఓ కీలక పాత్రలో నటిస్తున్నారు.

## విజయ్ మూవీ చూసిన త్రిష..

తమిళ సీఎం విజయ్‌తో రిలేషన్ వార్తల వేళ త్రిష ఏం చేసినా తెగ వైరలవుతోంది. విజయ్, పూజా హెగ్డే జంటగా నటించిన జననాయగన్ మూవీ గురువారం రిలీజైంది. అయితే ఈ మూవీని త్రిష ఉదయమే చూడటం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అందులో థియేటర్‌కు వెళ్లి మరీ మూవీ చూడటం అందరి దృష్టినీ ఆకర్షించింది. వైట్ టీ షర్ట్ బ్లూ జీన్స్ ధరించి స్టైలిష్ లుక్‌లో చెన్నైలోని రోహిణి థియేటర్ వద్ద త్రిష సందడి చేయగా ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరలవుతోన్నాయి. కాగా ఈ మూవీపై పలువురు సెలిబ్రిటీలు ట్వీట్స్, పోస్ట్‌లు పెడుతోన్నారు. విజయ్ ఫేర్‌వెల్ ట్రీట్ అదిరిపోయిందని అంటున్నారు. సెన్సార్ అడ్డంకుల కారణంగా వాయిదాపడిన ఈ మూవీ ఏడు నెలల తర్వాత ఎట్టకేలకు ప్రేక్షకుల ముందుకొచ్చింది.





## కండీషన్లు ఓకేనట!

ఫ్లాపుల్లో ఉన్న విలక్షణ దర్శకుడు మణిరత్నంతో ఓ సినిమా చేసేందుకు సాయిపల్లవి అంగీకరించడం తమిళనాట ఆసక్తికరంగా మారింది. ఈ సినిమా షూటింగ్ మొదలుకాక ముందే సాయిపల్లవికి మణిరత్నం కొన్ని కండీషన్లు పెట్టాడట. ఏళ్లకు ఏళ్లు షూటింగ్ చేస్తాడనే విమర్శల నేపథ్యంలో కేవలం 40 రోజుల్లోనే షూటింగ్ కంప్లీట్ చేయాలని అనుకుంటున్నాడట. ఇందుకు తగ్గట్లుగానే డేట్స్ కేటాయించాలని సాయిపల్లవితో పాటు విజయ్ సేతుపతికి షరతులు పెట్టాడట. మణిరత్నం మీద ఉన్న గౌరవంతో సాయిపల్లవి ఓకే చెప్పిందట. గురువారం ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్‌ను సైలెంట్‌గా మొదలుపెట్టార కూడా. కోల్‌కతాలో ఫస్ట్ షెడ్యూల్‌ను చిత్రీకరించబోతున్నారు. ఈ సినిమాకు ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ అందిస్తున్నారు.

సినిమా

## రాధా రమణ పాట అదుర్స్

స్టార్ డైరెక్టర్ సందీప్ వంగా ప్రజెంటర్‌గా వ్యవహరిస్తోన్న తెలుగు మూవీ రోమాంచకం నుంచి ఫస్ట్ సింగిల్ వచ్చేసింది. చంద్రబోస్ లిరిక్స్ అందించిన రాధా రమణ పాటను గురువారం మేకర్స్ రిలీజ్ చేశారు. వాసుకి వైభవ్ సంగీతం అందిస్తూనే ఈ పాటను స్వయంగా ఆలపించారు. ఇందులో నాయకానాయికల కెమిస్ట్రీ, విజువల్స్ ఆకట్టుకుంటున్నాయి. సుమంత్ ప్రభాస్, అనంతిక సనిల్ కుమార్ జంటగా నటిస్తున్న ఈ సినిమాకు వేణుగోపాల్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. తెలంగాణ బ్యాక్‌డ్రాప్‌లో రొమాంటిక్ లవ్‌స్టోరీగా తెరకెక్కుతోన్నఈ సినిమాను భద్రకాళి పిక్చర్స్ పతాకంపై సందీప్ వంగా సోదరుడు ప్రణయ్ వంగా నిర్మిస్తున్నారు. ఈ మూవీని సెప్టెంబర్ 3న రిలీజ్ చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు.





## హమ్మయ్యా.. శ్రీలీలకు మళ్లీ ఛాన్స్

ధమాకా బ్యూటీ శ్రీలీలకు ఎట్టకేలకు తెలుగులో ఓ ఛాన్స్ దక్కింది. ఫ్లాప్ హీరోతో ముచ్చటగా మూడోసారి జోడీ కట్టబోతోంది. నితిన్ హీరోగా ఆయ్ ఫేమ్ అంజి డైరెక్షన్‌లో ఓ ఫన్ ఫ్యామిలీ లవ్‌స్టోరీ తెరకెక్కుతోంది. ఈ సినిమాలో నితిన్ సరసన హీరోయిన్‌గా శ్రీలీలను ఫైనల్ చేశారట. ఈ ఇద్దరూ ఫ్లాపుల్లోనే ఉండటంతో లిమిటెడ్ బడ్జెట్‌లోనే ఈ సినిమాను తెరకెక్కించాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారట. శ్రీలీల తన రెమ్యూనరేషన్‌ను కూడా తగ్గించుకోవడానికి అంగీకరించినట్లు వార్తలొస్తున్నాయి. నితిన్ స్వీయ నిర్మాణ సంస్థ శ్రేష్ఠ్ మూవీస్ బ్యానర్‌పై ఈ మూవీ రూపొందనుండగా త్వరలోనే అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రానుందట. వీరిద్దరూ కలిసి నటించిన ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్, రాబిన్‌హుడ్ సినిమాలు రాగా బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టాయి. ఈ సినిమాతోనైనా వీరి జోడీ హిట్టు కొడుతుందా? లేదా? అన్నది ఆసక్తికరంగా మారింది.